**అశరీరి మాసము** **22.09.2016**

# అశరీరి స్థితి - 4

**1. స్వమానము –** నేను ఈ ధరిత్రిపై అవతారమూర్తిని.

– ఎలా అయితే బాబా ఈ ధరిత్రిపై అవతరిస్తారో అలాగే నేను కూడా అవతారమూర్తిని. నేను అందరికీ సుఖము, శాంతి, ఆనందము మరియు శక్తిని ఇవ్వడానికి అవతరించాను... బాబాతో కలిసి ఈ ప్రపంచాన్ని స్వర్గంగా మార్చడానికి నేను అవతరించాను... అధర్మ వినాశనము మరియు సత్య ధర్మ స్థాపన చెయ్యడానికి అవతరించాను...

**2. యోగాభ్యాసం –**

1. మహాజ్యోతి అయిన శివబాబా పైనుండి క్రిందకు వచ్చి, దేహాన్ని ఆధారంగా చేసుకుని తమ దివ్య కర్తవ్యాన్ని చేసి తిరిగి పైకి పరంధామానికి వెళ్ళిపోతారు... అలాగే స్వయాన్ని జ్యోతి ఆత్మగా భావిస్తూ క్రింద సాకారంలోకి అవతరించి, శ్రేష్ఠ కర్మలు చేసి తిరిగి పైకి వెళ్ళే అభ్యాసమును రోజతంటిలో కనీసం 10 సార్లు చెయ్యండి...
2. రోజంతటిలో **'నేను'** అన్న పదాన్ని ఎప్పుడు ఉపయోగించినా, నేను శాంతి–శుద్ధ–శక్తిశాలి ఆత్మను అన్న స్థితిలో స్థితులవ్వండి... తమ వద్దకు వచ్చేవారిని కూడా ఆత్మిక దృష్టితో చూడండి...

**3. ధారణ - ఉపరామ వృత్తి**

**ఉపరామము అంటే**

– మాస్టర్ రాముడు లేక మాస్టర్ భగవంతుడు
– సదా పరమాత్మ రాముడి సమీపంగా ఉండటము
– ఏ విషయము లేక కర్మ యొక్క ప్రభావములోకి రాకుండా ఉండటము
– వ్యక్తి, వస్తువు, వైభవాల ఆకర్షణలోకి రాకుండా ఉండటము

**4. చింతన -**

ఒక అశరీరి, ఆత్మ అభిమాని యోగి యొక్క వ్యక్తిత్వ వివరణ చెయ్యండి –
– వారి లక్షణాలు ఎలా ఉంటాయి?
– వారి మాటలు మరియు సంకల్పాలు ఎలా ఉంటాయి?
– సర్వులతో వారి వ్యవహారము ఎలా ఉంటుంది?

**5. కర్మయోగుల కొరకు –** ప్రియమైన కర్మయోగుల్లారా! ప్రియమైన బాప్‌దాదా మహావాక్యాలు, "ఎవరైతే స్వయాన్ని ఈ భూమిపై అతిథిగా భావిస్తారో, వారు గొప్పవారు అవుతారు". మనమంతా ఈ అవగాహనను పెంచుకుందాము. మనమంతా ఇక్కడకు వచ్చాము, ఇది పరదేశము, మన దేశము పరంధామము. 5000 సంవత్సరాల క్రితం మనం ఇక్కడకు వచ్చాము, ఇక్కడిదంతా ఇక్కడే విడిచిపెట్టి తిరిగి వెళ్ళాలి. ఎలా వచ్చామో ఎలాగే వెళ్ళాలి అనగా అశరీరిగా వచ్చాము, అశరీరిగానే తిరిగి వెళ్ళాలి. మరి తిరిగి మన ఇంటికి వెళ్ళే తయారీలు చేసుకోవాలి.